(మినీ కథ)

# చీకటి మనుషులు

రచన :
శ్రీ బి.వి.డి. ప్రసాదరావు

వాళ్ళిద్దరూ రహస్య ప్రేమికులు! వాళ్ళలో-

అతను...రాజారావు ఓ ప్రయివేట్ కంపెనీ మానేజర్. పెళ్లైంది. ఒక బాబు.

ఆమె...రమణి. రాజారావు పి.ఏ. పెళ్లైంది. భర్త వెంకట్రావు, కొడుకు రాజు, ఓ బస్సు ప్రమాదంలో చనిపోయారు, రెండేళ్ళ క్రితం.

మానసిక బలహీనతలకు, పరస్పర ఆకర్షణలకు ఇద్దరూ లోనై, ప్రేమికులైపోయారు!

వీళ్ళ రహస్య ప్రేమను పసిగట్టిన వాళ్ళలో గోపాల్రావు ఒకడు. గోపాల్రావ్ ఓ నిరుద్యోగి. బి.ఏ. చదివాడు. టైపు, షార్ట్ హేండ్ పాసయ్యాడు. ప్చ్ ఎక్కడా, ఎలాంటి జాబ్ అతనికి దొరకలేదు. పిచ్చి కుక్కలా రోడ్డున పడ్డాడు. యాదృచ్ఛికంగా రాజారావు-రమణీల ప్రేమ వ్యవహారం అతని కంటపడింది. అటుపై వాళ్ళనే అనుసరించడం మొదలుపెట్టాడు. వాళ్ళ కథనంతా జీర్ణించుకున్నాడు. చిరునవ్వు నవ్వుకున్నాడు తృప్తిగా.

ఆరోజు-ప్రతిరోజులాగే, రాజారావు, రమణి పార్కులోకి వచ్చారు. ఓ మూలగా, జాజి పొదలచాటున కూచున్నారు. మాటల్లోకి దిగారు. చీకటి పడుతూండగా, రమణి వడిలోకి వాలేడు రాజారావు. రమణి అతని మీదకు కాస్త వంగింది. ఈ సమయం కోసమే ఎదురు చూస్తూన్న గోపాల్రావు, మల్లె పొదలచాటు నుంచి ముందుకు వచ్చి, తన చేతిలోని కెమేరాకు పని చూపించాడు. ఫ్లాష్ వెలిగింది, ఆరింది. క్షణకాలంలో.

ఉలిక్కిపడ్డారు ప్రేమికులు. తమ ఎదురుగా వున్న గోపాల్రావును చూసి, లేచి, నించున్నారు సన్నగా అదురుతూన్న గుండెలతో.

గోపాల్రావు - 'మీ ఫోటో తీశాను. మీ రహస్యం బయటపెడతాను. ఏదైనా అనుకోండి - నేనడిగింది ఇచ్చేస్తే, మీ ఫోటో నెగటివ్ మీ కిచ్చేస్తాను. లేదా, మీ ఫోటోను మీ ఇళ్లల్లో, ఆఫీస్‌లో చూపిస్తాను. క్లుప్తంగా చెప్పాడు, సంభాషణను పెంచే ఇష్టం లేక.

ప్రేమికులు మొహాలు చూసుకున్నారు.

'ఏం కావాలి?' రాజారావు నెమ్మదిగా అడిగాడు.

'మీవద్ద నున్నవి'

మళ్ళీ ప్రేమికులు మొహాలు చూసుకున్నారు. కళ్ళతో మాట్లాడుకున్నారు.

'ప్లీజ్' ఇద్దరూ ఒకేసారి అన్నారు ప్రేమికులు.

చివరికి - రాజారావు, తన చేతి వాచీని, మెడలోని ఒక వరుస బంగారం గొలుసును, చేతి ఉంగరాలను, జేబులోని పర్సును...రమణి తన చేతి వాచీని, మెడలోని రెండు వరుసల బంగారం గొలుసును, ముక్కు పుడకను, చెవి

---

సుందర్రావు అచ్చుకండూతికి నవ్వొచ్చింది, అంతలోనే జాలివేసింది.

మేట్నీసినిమాకి అడ్వాన్సు బుకింగ్‌కు వెళ్ళాలని జ్ఞాపకం రావడంతో థియేటర్ వైపు బయలుదేరాడు.

## — శ్రీరాముడు —

★ ★ ★

దుష్టరాక్షసులను దునిమి
ధర్మపరుల బ్రోవగాను
అవనియందు శ్రీహరియె
అవతరించె శ్రీరామునిగ.

మునివర్యుని వెంటబోయి
బల, అతిబల మంత్రాలు నేర్చి
జన్మమంత కాపాడినట్టి
వీరవరుడు శ్రీరాముడు.

శివునివిల్లు నవలీలవిరచి
హరిణలోచన సీతనంత
పరిణయమాడినట్టి
వీరవరుడు శ్రీరాముడు.

తండ్రిమాట దాటలేక
పినతల్లి మాట మీరలేక
కలిగి సీతతోడ కానలకును
వెడలె విభుడు శ్రీరాముడు.

సుగ్రీవుని చెలిమిచేసి
వాలి నంత హతముజేసి
హనుమంతుని బంటుగ గొని
నట్టి ప్రభువు శ్రీరాముడు.

సేతు బంధనమ్ముజేసి
దశ కంఠుని నంతదునిమి
విభీషణుని ప్రభువుచేసి
నట్టి విభుడు శ్రీరాముడు.

అతివ సీత నంత
అగ్నిలో పరిశుద్ధి చేసి
అయోధ్యకు తెచ్చినట్టి
ప్రభువు సుమ్మి శ్రీరాముడు.

అల్పుడాడి నట్టి మాటలు
లోక మెల్ల నమ్మననుచు
అతివసీతనంత, కానల
కంపివైచె శ్రీరాముడు.

నెలమూడు వానలు కురియుచుండ
రామరాజ్యమనుచు ఎల్లరనగ
మూడుపువ్వు లారుకాయలట్లు
భువినియేలె శ్రీరాముడు.

—ఆర్. వామనమూర్తి.

---

రింగులను – గోపాల్రావు కందించారు.

గోపాల్రావు వాటిని పరీక్షగా చూసుకున్నాడు. తృప్తిగా నవ్వుకున్నాడు. వెంటనే వాటిని ప్రేమికులకే ఇచ్చేసాడు. 'థాంక్స్' అన్నాడు హాడిగా.

'మరి మా ఫోటో నెగటివ్ ?!' ప్రేమికులు ఇద్దరూ ఒకేసారి అడిగారు, ఆత్రంగా.

గోపాల్రావు చిన్నగా నవ్వి – ఇప్పుడు గోపాల్రావు నేనొక గ్రాజుయేట్ గత 5 సంవత్సరాలుగా పనికోసం తిరుగని ఆఫీసు లేదు. నాకు రెకమండేషన్ చేసేవాళ్ళు లేరు. లంచమివ్వడానికి అంతకన్నా గతిలేనివాణ్ణి. మీ ఆఫీసులో ఒక సీటు ఖాళీ వుంది. ఆ సీటు మీరు రెకమండ్ చేసి నాకు ఇప్పించాలి. ఆ సీటు నాకు పరమనెంట్ అవగానే మీ నెగటివ్ మీకు చేరుతుంది. ఇదిగో నా అడ్రెస్ కార్డు, మీకెంత త్వరలో ఆ నెగటివ్ కావాలో అంత త్వరలో నాకు పని ఇప్పించండి అంటూ గోపాల్రావు వెళ్ళిపోయాడు.

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali Street, Madras-600 001.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47 & 49, Badrian Street, Madras-600 001.